
ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (D.I.E.T) భీమునిపట్నం

# భీమిలి డైట్
# సమాచార స్రవంతి

సంపుటి 1 | ఫిబ్రవరి 2023 | సంచిక 7












**District Institute of Education and Training**
**Bheemunipatnam, Visakhapatnam district.**

**Bheemili DIET Samachara Sravanthi Monthly News Letter**

**Editorial Board**

Chief Editor
Sri. U. Manikyam Naidu,
Principal

Editor
Sri. Ravi Gotteti,
Lecturer in ICT & Phil.

**Members**

Sri. L. Sudhakar,
Lecturer

Sri. G.G.S. Nageswar Rao,
Lecturer

Smt. J. Madhavi,
Lecturer

Kum. P. Meghana,
Student Teacher
Mr. P. Vishnu Vardhan,
Student Teacher
Kum. Chandrika,
Student Teacher
Kum. B. Pavani,
Student Teacher
Mr. P. Ananda Rao,
Student Teacher

Photographers:

Mr. V. Satwik,
Student Teacher
Kum. M. Mahalakshmi
Student Teacher

## *Principal's Message*



Govt. DIET, Bheemunipatnam is happy to release one more edition of BHIMILI DIET SAMACHARA SRAVANTHI, an e magazine being released every month since August 2022. This edition is a collection of events organized in DIET, Bheemunipatnam & organized by DIET in January 2023. The first week witnessed the celebration of the new year in DIET. The birth anniversary of the first women teacher of India Smt. Savithri Bhai Phule' is celebrated by marking skits highlighting the importance the need of woman teachers. The second week is dedicated to the preparation and celebration of SANKRANTHI SAMBARALU. The DIET students have organized several cultural activities in connection with the first festival of the year The birth anniversary of SWAMI VIVEKANANDA is celebrated as National Youth Day in DIET in a joyous manner. The January month, even with less number of working days, has become a hectic month for DIET faculty in their school visits for academic monitoring, especially Learning Improvement Programme (L.I.P) in the erstwhile district. All the D.R.P.s of the L.I.P. programme are sensitized about the implementation in the erstwhile district. All the D.R.P.s have visited nearly 150 schools in 2 days and have observed the schools where L.I.P. Programme is being implemented with the coordination of DIET and SAMAGRA.

All the faculty members have completed in their NISHTHA 4.0 courses which are related to ECCE and FLN. The 1st semester students have completed their last spell of Institutional Observation Programme(I.O.P.) in this month successfully. DIET has paid floral tributes to the Netaji Subhas Chandra Bose on his birth anniversary. Republic day is celebrated with utmost devotion. Martyr's day is observed in DIET with great fervor. The final lesson practical lessons of 138 students of 2020-22 batch is conducted for 3 days in identified 12 schools in the 3rd week of January. Other prominent days are celebrated like National Girl Child Day in this month. The faculty paid many visits to schools and offered on job support to them in maintaining the flagship programmes of the Government in schools. The 2021-23 batch have successfully completed their 1st semester examinations. The DIET students and the faculty have watched the Interaction of the Honourable Prime Minister with students in the Programme "Pariksha Pe Charcha (PPC), 2023 on 27th of January. The student teachers have learnt many things through this programme.

*......U. Manikyam Naidu*



# విశాఖకు జీవ జలాలు ఇచ్చిన వాల్తేరు.. అదే #Waltair

....... శ్రీనివాస్ గంజివరపు.




**వాల్తేరు** ఓ ఝరి.. ఓ జీవన ప్రవాహం. లక్షల మందికి తాగేందుకు నీరు.. బతికేందుకు ఆసరా ఇచ్చిన సెలయేరు... తప్పితే ఒక వ్యక్తి పేరు కాదు.

తూర్పు కనుమల్లో పుట్టిన నీటి గెడ్డలు ఒకప్పుడు రెండు పెద్ద ఏటి ప్రవాహాలుగా విశాఖపటం మీదుగా ప్రవహించేవి. ఒకటి హనుమంత వాగు. ఇది సింహాచలం కొండల్లో పుట్టిన గెడ్డల నుంచి ముడసర్లోవ మీదుగా 15 కి.మీ.ల దూరం ప్రవహించి లాసన్స్ బే వద్ద సముద్రంలో కలిసేది. 1902లో ముడసర్లోవ పార్కు/రిజర్వాయరు నిర్మించిన తరువాత ఈ ఏరు కనుమరుగైంది. ఇప్పటి హనుమంత వాక జంక్షన్ ఆ వాగు పేరుతొ వచ్చిందే.

ఇంకొకటి వాలుతేరు/వాలుటేరు. ఎగువ తూర్పు కొండల్లో పుట్టి మేఘాద్రి గెడ్డలో కలిసి పెద్ద ఏటి ప్రవాహంగా విశాఖ నగరం మీదుగా ప్రవహించేది. 30 కి.మీ. ల దూరం వంపులు తిరుగుతూ... కొండల మధ్య వాలుగా ప్రవహిస్తూ డాల్ఫిన్ నోస్ కొండ వద్ద సముద్రంలో కలిసేది...



వాలుగా ప్రవహించే ఏరు (వాలు + ఏరు) వాలు తేరు... క్రమంగా వాల్తేరుగా అయింది. వాల్తేరు ఏటికి ఎడమ పక్కన వున్న ప్రాంతం స్థానికుల ఆవాసంగా.... వారపు సంతగా ఉండేది.

వందల ఏళ్ల క్రితమే డాల్ఫిన్ నోస్ వద్ద వాల్తేరు ఒడరేవు విదేశీయులకు గమ్యస్థానం అయింది. డచ్చ్, ఫ్రెంచ్, బ్రిటీష్ వాళ్ళు ఈ ఒడరేవు తమ సరుకుల రవాణాకు అనుకూలమైందిగా గుర్తించారు. 1850 తర్వాత బ్రిటీష్ వాళ్ళు Central Provinces Port, East Coast Battalion, Vizagapatam Administration District, Waltair East Coast - Railway Station ఏర్పాటుకు చర్యలు ప్రారంభించడంతో ఇక్కడికి బ్రిటీష్ అధికార్ల రాకపోకలు పెరిగాయి. డాల్ఫిన్ నోస్ వద్ద వాల్తేరుకు ప్రాచుర్యం పెరిగింది.

ఆంగ్లేయులు వాల్తేరును 'వా..ల్..టే..ర్' అని పలకడం.. Waltair గా రాయడం అలవాటై అదే కొనసాగింది. ఇది Walter అనే పేరుకు దగ్గరగా ఉండడంతో ఎవరో బ్రిటీష్ అధికారి పేరుతో వచ్చిందని పొరపాటు పడ్డం మామూలైంది.

అంతకు ముందు వాల్తేరు – పెద జాలరిపేట మధ్య ప్రాంతం అంతా ఎక్కువగా కొండ గుట్టలు మాత్రమే ఉండేవి. వీటిని తొలుస్తూ Waltair Uplands, Waltair Main Road, The Waltair Club ఏర్పాటు అయ్యాయి. ఒడరేవు విస్తరణతో వాల్తేరు ఒడ్డున వున్న కుటుంబాలు కొద్దిగా దూరంగా జరిగాయి. అవి China Waltair, Peda Waltair అయ్యాయి. డాల్ఫిన్ నోస్ దగ్గరలోని వాల్తేరు ఒడ్డున పోలేరమ్మ తల్లి గుడికి ప్రత్యామ్నాయంగా పెద వాల్తేరులో పోలమాంబ అమ్మవారి ఆలయం వచ్చింది. నగరానికి నీటి అవసరాలు పెరగడంతో 1970లో వాల్తేరుపై మేఘాద్రి గెడ్డ వద్ద జలాశయం నిర్మించారు. దీంతో వాల్తేరు ప్రవాహ ఝరి నిలిచిపోయింది. కొద్దిగా పరిశీలనగా చూస్తే వాల్తేరు.. హనుమంత వాగుల ఆనవాళ్ళు నగరం మధ్యలో ఇప్పటికీ మనకి దీనంగా కనిపిస్తాయి.

Photo Credit : E. C. G Thomas 1887 Report





స్త్రీ వివక్ష ప్రభావవంతంగా ఉన్న రోజుల్లోనే స్త్రీ విద్య కోసం పాటుపడి వారి అభ్యున్నతికి బాటలు వేసిన మహానీయురాలు సావిత్రిబాయి ఫూలే అని డైట్ ప్రిన్సిపాల్ ఈ మాణిక్యం నాయుడు అన్నారు. జనవరి 3 న భారత



చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్య ద్వారా అభివృద్ధి సాధ్యమైన నమ్మి తన తోటి స్త్రీ సమాజాన్ని విద్యావంతులను చేయాలని ఎన్నో శ్రమలకు ఓర్చి పాఠశాలలు స్థాపించి విద్య నేర్పిన చదువుల తల్లి ఆమె అని, ఆమె స్ఫూర్తిని తీసుకొని నేటి సమాజంలో విద్యా వ్యాప్తి చేయాలని బాలిక విద్యను ప్రోత్సహించాలని ఆయన అన్నారు.



అధ్యాపకుడు గొట్టేటి రవి మాట్లాడుతూ సావిత్రి తన భర్త జ్యోతిబా పులే వద్ద విద్య నేర్చుకొని ఆయనతో తో కలిసి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించి ఆ తర్వాత అలాంటి 18 పాఠశాలలను స్థాపించి మన్నలను అందుకున్నారని, మొదటి బాలికల పాఠశాలకు కేవలం 9 మందే వచ్చేవారు. వారికే సావిత్రీ బాయి పాఠాలు బోధించే వారని, ఆ బాలికలు చదువు మానేయకుండా ఉండాలని వారికి స్టైఫండ్ పేరిట కొంత డబ్బు వారి సొంత డబ్బునే ఇచ్చేవారని, 18 ఏళ్ళ వయసు లోనే విద్యా ఉద్యమం చేపట్టిన మొదటి ఉపాధ్యాయురాలిగా ఆమె చరిత్ర సృష్టించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పుష్పాలతో నివాళి అర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జి.జి.ఎస్ నాగేశ్వరరావు, గొట్టేటి రవి, ఎం మహాలక్ష్మి, సి ఏ సోమయాజులు, షేక్ అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.






**అ**మావాస్య చీకట్లో అంధకార జీవితాన్ని గడుపుతున్న అంధుల పాలిట పున్నమి వెన్నెలల వెలుగు ప్రదాత లూయీ బ్రెయిలీ జన్మదినోత్సవాన్ని డైట్ లో జనవరి 4 న కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలతో అధ్యాపకులు, చాత్రోపాధ్యాయులు నివాళి అర్పించారు. ఆయన అంధుల కొరకు చేసిన సేవలను వక్తలు కొనియాడారు.



మానిక్ బారన్, సైమన్ రెనా బ్రెయిలీ దంపతులకు 1809 జనవరి 4 న పారిస్ లోని క్రూవే గ్రామంలో జన్మించిన లూయీ బ్రెయిలీ, దృష్టిలోపం ఉన్నవాళ్ళకీ, అంధులకీ ఉపయోగపడే విధంగా ఆరు అక్షరాలతోనే చదవడానికీ, రాయడానికీ వీలుగా ఒక అక్షరమాల రూపొందించాడని డైట్ వైస్ ప్రిన్సిపాల్ లండా సుధాకర్ తన ప్రసంగంలో అన్నారు. పైకి ఉబ్బెత్తుగా ఉండి, చేతి వేళ్ళతో స్పృశిస్తూ చదువుకోగలిగేటట్లు చేసి అంధులపాలిట లూయీ బ్రెయిలీ దైవంగా మారాడన్నారు.

బ్రెయిలీ కనిపెట్టిన లిపిని తర్వాత కాలంలో అతని పేరుతోనే పిలిచారు.

ఆయన గురించి మరికొన్ని విషయాలు తెలుసుకుందాం. నేడు రికార్డింగ్ సదుపాయం వచ్చినా, అంధులు కూడా చదువుకున్నారని చెప్పడానికి ఒక ప్రామాణిక ఆధారం బ్రెయిలీ లిపిలో రాయడం, చదవడం. నిజానికి ఈ లిపికి అంతర్జాతీయ గుర్తింపు కూడా అంత సులువుగా లభించలేదు. ఎంతో పోరాడాల్సి వచ్చింది. బ్రెయిలీ లిపిలో అనేక పుస్తకాలు నేడు అందుబాటులోకి వస్తున్నాయి. లైబ్రరీల్లోనూ ఈ పుస్తకాలు చోటు చేసుకుంటున్నాయి. మనిషికి ముఖ్యమైనవి కళ్ళు. అందుకే సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని పెద్దలన్నారు. జ్ఞానానికి నిజమైన వాకిళ్ళు కళ్ళు. లూయీ బ్రెయిలీ అందరిలాగే పుట్టాడు. మూడేళ్ళ వరకూ బాగానే ఉన్నాడు. తన తండ్రి గుర్రం జీన్లు తయారు చేస్తున్న దగ్గరకెళ్ళి ఆడుకుంటుండేవాడు. కత్తి మొన కన్నుకి తగిలింది. అలా ఒక కన్ను పోయింది. తర్వాత రెండవ కన్ను కూడా పోయింది. తన అక్కతో పాటు పాఠశాలకు వెళ్ళే లూయీకి చదువు మీద ఆసక్తి కలిగింది. ఇంటికొచ్చి ఆ పాఠాల్ని చెప్తుండేవాడు. అతని శ్రద్ధాసక్తుల్ని గమనించిన తండ్రి చిన్న మేకుల్ని ఒక చెక్కపై అక్షరాలుగా చేసి లూయీ చేతుల్తో చదివించే వాడు. లూయీ కి మంచి ధారణ, గ్రహణశక్తి ఉండటం వల్ల పాఠశాల్లో ఉపాధ్యాయుల మన్ననల్ని పొందేవాడు. పదవ ఏట పారిస్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది బ్లైండ్ లో స్కాలర్‌షిప్పు కి అతను ఎంపికయ్యాడు.

1784లో వాలెంటీన్ హావే స్థాపించిన అంధుల పాఠశాలలో అంధులకు వివిధ వృత్తి పనుల్లో శిక్షణ నిస్తుండే వారు. చదువుకోవడానికి వీలుగా రాగి రేకులపై ఉబ్బెత్తు అక్షరాల్ని రాసేవారు. చదువుకోవడమే తప్ప ప్రతి విద్యార్థీ రాయాలంటే ఎంతో ఖర్చుతో కూడిన పనిగా ఉండేది. రాగి రేకులపై రాసిన అక్షరాల్ని చదువుకోవాలంటే, వాటిని మోయడం పెద్దబరువుగా కూడా ఉండేది. ఆ పద్ధతిలో అంధుల కోసం రాసే ఆ విధానాన్ని లెన్‌టెప్ అని పిలిచేవారు. లూయీ తాను చదువుకున్న పాఠశాలలోనే తన 17వ ఏట ఉపాధ్యాయుడయ్యాడు. లూయీ బ్రెయిలీ చదువు చెప్తూనే, సులభమైన రీతిలో అంధులు చదువుకునేలా,

రాయగలిగేలా అక్షరమాలను రూపొందించాలని ప్రయత్నిస్తుండేవాడు. ఆ పాఠశాలను ఫ్రెంచి మాజీ ఆర్మీ కెప్టెన్ చార్లెస్ బార్బేయర్ సందర్శించాడు. ఆ సందర్భంగా తాను కనుగొన్న 12 గుర్తులతో రూపొందించిన రాత్రి చదువు గురించి ప్రస్తావించాడు. అది నిజానికి సైనికులకు మాత్రమే తెలిసే రహస్య సంకేతాల్ని తమ వేళ్ళ ద్వారా స్పృశించి తెలుసుకునే విద్య. అప్పటి నుండీ అటువంటి పద్ధతిలోనే మరింత సులభంగా, తేలికైన పద్ధతిలో ఆరు అక్షరాల్లో అంధులు చదువుకొనే, రాయగలిగే లిపిని లూయీ బ్రెయిలీ కనిపెట్టాడు. దీన్ని మరింత ముందుకు తీసుకెళ్ళే కృషిలో భాగంగా లెక్కల్ని అభ్యసించడానికి, సంగీతాన్ని నేర్చుకోవడానికీ ఈ లిపి ఉపయోగ పడేలా తీర్చిదిద్దాడు. 1829 లో 'మెథడ్ ఆఫ్ రైటింగ్, మ్యూజిక్ అండ్ ప్లెన్ సాంగ్స్ బై మీన్స్ ఆఫ్ డాట్స్ ఫర్ యూస్‌బె ది బ్లైండ్ అండ్ ఎరేంజ్‌డ్ ఫర్ దెమ్' అనే పుస్తకాన్ని లూయీ బ్రెయిలీ ప్రచురించాడు. 1839లో డాట్స్‌తో ముద్రణ చేసే విధానం గురించి కూడా పుస్తకాల్ని ప్రచురించాడు. 1852 జనవరి 6వ తేదీన క్షయ వ్యాధితో లూయీ బ్రెయిలీ మరణించాడు. ప్రపంచవ్యాప్తంగా జనవరి నెలంతా లూయీ బ్రెయిలీ జయంతులు, వర్ధంతులతో అంధులంతా ఆయనకు స్మరించుకుంటున్నారంటే అందుకు కారణం ఆయన అంధులందరికీ వెలుగు ప్రదాత కావడమే.

## 2020-22 బ్యాచ్ చాత్రోపాధ్యాయులకు ముగిసిన టీచింగ్ ప్రాక్టికల్ పరీక్షలు

జనవరి 20 నుండి 23 వరకు 2020-22 బ్యాచ్ కు చెందిన 139 మంది చాత్రోపాధ్యాయులకు భీమునిపట్నం, ఆనందపురం మండలాలలోని 12 పాఠశాలలలో 4వ సెమిస్టర్ టీచింగ్ ప్రాక్టికల్ పరిక్షలు ప్రశాంతంగా జరిగాయి. డైట్ అధ్యాపకులు ఇంటర్నల్ ఎక్జామినర్లుగా వ్యవహరించగా ఆయా సెంటర్ల పాఠశాలల ఉపాధ్యాయులు ఎక్షటర్నల్ ఎగ్జామినర్లు గా వ్యవహరించారు. ఈ చివరి పరీక్షలతో వారి అన్ని సెమిస్టర్ల పరీక్షలు పూర్తి అయినవి. త్వరలో వీరి ఫలితాలు ప్రకటించి సర్టిఫికెట్లు జారి చేయబడతాయి. ఈ బ్యాచ్ చాత్రోపాధ్యాయులు డిఎస్సి కోసం ప్రిపరేషన్లో ఉన్నారు.




## 100 things you can do to improve your English

..... Surya Prakash Susarla

Have a read of the below list and we are sure you will find a lot of **helpful tips to improve your English!**

1. Don't be afraid to make **mistakes**. Be confident. People can only correct your mistakes when they hear you make them.
2. **Surround yourself** in English. Put yourself in an all English speaking environment where you can learn passively. The best way to learn is through speaking.
3. **Practise** every day. Make yourself a study plan. Decide how much time a week you are going to spend studying and stick to it. Establish a routine.
4. **Tell your family and friends** about your study plan. Get them to push you to study and also don't let them interrupt you.
5. Practise the **4 core skills**: reading, writing, speaking and listening. They all need to be worked on for you to improve.
6. Keep a **notebook** of new words you learn. Use them in sentences and try to say them at least 3 times when you speak.
7. Do a lesson at least **once a day.**
8. **Memorisation** of lists is one of the most common ways of learning vocabulary for a test. It's only a good exercise for short term studying because you often do not retain the information that you have learned for a test.
9. Use your **body clock**. If you're not a morning person, study in the afternoon.
10. You will find words easier to remember if you try to **remember an example** sentence using that word rather the word on its own.
11. Plan to **take a test**. You'll find that you work harder when you need to study for something.
12. Saying that, it's better not to study *just* to take a test. **Think of the bigger picture**. What can you do when you have a good command of English? How will the quality of your life improve?

13. Give yourself a **long-term goal**. Focus on working towards it.
14. Give yourself **short term goals** too and reward yourself when you achieve each one.
15. Create an **atmosphere** in which you want to learn, not because you have to. You'll learn more when you're learning because you want to.
16. Know **what works best** for you. Think about what methods have been successful for you in the past and stick with them.
17. Figure out **how you learn**. It can be by memorising, reading, speaking, summarising or other methods. Find out how you study best. It can be in a quiet place by yourself or with a group.
18. **Get help!** If you don't understand something you've got to ask someone. Ask your teacher, classmates or friends for help.
19. **Review** and review and review! Make sure that you take the time to review things you have studied in the past.
20. It's not a good idea to study on your own for more than 30 minutes at a time. Take **regular breaks**, get some fresh air and stretch your legs.
21. Don't be in such a hurry to move up a level. Concentrate on the level **you are at now**.
22. **Watch DVDs** rather than TV. It's better to use something that you can watch over again to catch information you might have missed the first time.
23. **Watching TV** only gives you the chance to hear something correctly first time. This is better for high level students. It can be great practice for speaking to native English speakers so you don't have to ask them to repeat themselves!
24. **Read graded readers**. These books are especially written for your level. Read a whole novel. You can do it! You'll feel great afterwards.
25. **Children's books** have easier words and are a good alternative to graded readers.
26. **Newspapers** are a good place to find passive constructs. Read through an article and see if you can find the passive sentences.
27. Read for the **general meaning first**. Don't worry about understanding every word, then go back and look up new words.
28. For a word you don't understand in a sentence, look at the **other words around** it. They will give you a hint. Try to guess the meaning from the context.
29. Learn **root words**. They'll help you guess the meaning of words. For example: *scrib* = write, *min* = small
30. When you learn a new word, think of all its **other forms**: *Beautiful* (adjective),*beauty* (noun), *beautifully* (a dverb).
31. Learn **prefixes** (*dis-, un-, re-*) and suffixes (*-ly, -ment, -ful*), these will help you to figure out the meaning of words and build your vocabulary.
32. English, unlike Japanese or French, uses **word stress**. For new words, count the syllables and find where the stress is. Only one stress per word and always on a vowel. Two syllable verbs have a stress on the second syllable (be**GIN**). 2 syllable nouns (**TEA**cher) and adjectives (**HAP**py) stress the first.
33. Use English **whenever you can**. It's as simple as that!
34. Don't translate into English from your own language. **Think in English** to improve your fluency. Talk to yourself…but not on the bus otherwise people will think you have gone crazy!
35. You can't learn English from a book. Like driving a car, you can only learn **through doing it.**
36. The most natural way to learn grammar is through **talking.**
37. Keep an English **diary or journal**. Start by writing a few sentences a day and then get into the habit of writing more.
38. Why not start an online **blog** and share your writings with the world?
39. To become a better writer brainstorm as many **ideas and thoughts** onto paper without worrying about grammar or spelling. Then think about the structure. After that, write your piece using good grammar and spelling. Finally, read it through or give it to someone else to check for mistakes.
40. Keep an eye on your **punctuation** as it can totally change what you're trying to say. Check out the difference in meaning between these two sentences: "*A woman without her man is nothing*" and "*A woman: without her, man is nothing*".
41. **Sing your heart out!** Show the world your beautiful voice! Learn English songs and sing along with them to improve fluency and intonation… anyone for Karaoke?
42. Get a penfriend or use **chat-rooms, forums and community sites**. If you can't speak to someone in English, this is the next best thing.
43. Shadow English CDs. Listen to a few sentences then repeat what you heard. Focus on the rhythm and intonation.
44. Have English radio on in your house. Even if you are not actively listening to it, you will still be training your ears.
45. Mirror CDs. Read out loud along with a CD. Again, this is great for intonation, pronunciation and rhythm.
46. Dictation. Listen to a CD or friend and write down what you hear.
47. Nobody likes to hear their own voice, but be brave and try it! Record your voice and listen to your pronunciation and intonation. It will help you to identify your problem areas.
48. Ask your helpful teacher if you can record his lesson. This is a great way to review. You can also listen to your teachers speaking speed and intonation.
49. Use an English/English dictionary as it will help you to keep thinking in English and not translating.
50. If an English/English dictionary seems scary, there are learner's dictionaries for English students of your level.
51. Don't become too reliant on your dictionary. Your dictionary should be an aid, not your main teacher. Try to guess the meaning of words rather than going straight for your dictionary.

52. Don't give up! Stay positive! Sometimes you will feel that you aren't learning quickly enough. Everyone feels like this, don't worry about it. You'll get there in the end.
53. Enjoy it! We learn more when we are having fun!
54. If you get nervous when speaking, take two deep breaths before you say something. You'll speak better when you feel relaxed.
55. Keep yourself motivated by looking back at the textbooks and CDs you used in the past. You'll be surprised at how easy they seem to you now! Congratulations, your level is improving!
56. You are never too young or too old to start learning English. Don't make excuses not to learn. What are you waiting for?
57. Procrastination can stop you from being successful. To stop procrastinating, it's important you understand if your procrastinating is to avoid studying, or if it is your bad habit.
58. If you haven't gotten the results you wanted yet, it's not because you're bad at languages, it's because you haven't found your own special way of learning yet.
59. Use resources which match your level. Don't use texts/listening exercises which are too difficult or too easy. Use materials which challenge you but don't frustrate you.
60. Don't worry about making your accent perfect. It's an important part of your cultural identity to keep your accent. Native English speakers enjoy hearing English spoken with an accent.
61. There are many types of English: British, American, South African and so on. None of these are wrong or not as important. English is English.
62. Instead, be aware of the differences in American and British English and use your words accordingly. For example: Elevator (US) / Lift (British).
63. Carry cue cards with you. These are small cards which you can write new words on. You can pull them out and look at them whenever you a free minute.
64. Use post-it notes and stick them around your home. You can use them to label things. Stick one on your pet dog!
65. You can't ignore phrasal verbs (two words verbs), there are hundreds of them in English and they're widely used. The more you focus on their meaning, the more you'll be able to guess the meaning of new ones. You'll start to recognise their patterns.
66. Use your intuition. Go with your gut feeling, you'll be surprised how often your first guess is the right guess. Like we said before, be confident.
67. Gather your thoughts. Take a second to think about what you're going to say. You know the grammar, but maybe you don't use it correctly when you speak.
68. Meet new people. Make the effort to mix with English speakers in your town. You could join a club or go to bars where foreigners hang out. Buy one a drink, they love that!
69. Be the person to start conversations in English. Try to keep the conversations moving and use listening words ('really?' / 'go on…'/ 'what happened then?') Don't wait for others to speak to you. Get in there!
70. Debate. Discuss topics in a group. Each person should choose a viewpoint (even if you don't agree with it) and debate it within the group. Make sure you get your point across. Learn to listen actively. Active listening will help in the classroom and it will help you get more out of, and contribute more to, group study sessions. Focus on the person who is talking. Concentrate on the speaker with your ears and eyes.
71. It's not enough to only learn English words. You can teach a parrot English words but that doesn't mean it can speak English! You still need to have an understanding of grammar.
72. Verb tenses are used by English speakers to talk about the timing of actions. You might not have the same expressions in your own language. It's important that you know these tenses and when to use them.
73. English has many irregular verbs. You should drill yourself on them.
74. Keep it up! If you take a break from speaking English, you will find that your level decreases and all your hard work has been wasted.
75. Don't be put off by a bad test score. Sometimes students have the ability to pass an English test, but can't communicate well with English speakers. If you can speak freely in English, you should be proud of yourself.
76. Remember that as long as you have tried your hardest, you have succeeded!
77. Learn English with a friend. You'll have someone you can practice with and you can motivate each other to study.
78. Remember, the way we write English is not the same as how it's pronounced. For example 'Ough' has over 6 pronunciations. Familiarise yourself the Phonetic Alphabet. It will help you correctly pronounce words in the dictionary.
79. Get used to the 'schwa' sound — an unstressed and toneless neutral vowel sound. 'Schwa' is the most common vowel sound in English. For example, the 'a' inabout and the 'u' in supply.
80. Keep in mind that it takes longer to improve when our level is high. Usually the fastest progress is made when we are beginners. Don't think that you're suddenly not learning anymore, it's just a less noticeable progress.
81. Make sure that your English matches the occasion. It's OK to use slang with friends but not in a business meeting. Decide in which situation it's appropriate to use the words and phrases you have learned.
82. Textbook English is often different from the way we casually speak. To learn casual 'slang' watch movies.
83. Idioms can be difficult to memorise, but they are great fun to use and they'll make your English more colourful.
84. When talking we usually link words together so that two words can sound like one. Simply put, we link words ending with a consonant sound to words beginning with a vowel sound (consonant > vowel). We link words ending with a vowel sound to words beginning with a

vowel sound (vowel > vowel). Practice these to improve your listening and pronunciation.

85. Make use of the internet. It's full of resources to help you learn: BBC Learning English ; learnenglish.ecenglish.com
86. Think about your strong and weak points. Write down which areas you want to improve on and work on improving them. Of course, don't ignore your strong points. Congratulate yourself on how well you've done!
87. Unlearn your mistakes. You probably make the same grammar mistakes over and over again. Use English tests results as a study tool. Go over your mistakes and choose one or two that you want to focus on. Use your favourite grammar book to check rules.
88. Use the correct article (a/an, the). Be aware that there is more to this rule than a/an= non specific, the=specific. For example: A university (not an university because it begins with a consonant sound). An hour (not a hour because the 'h' is often silent).
89. For fluency, try image training. Before you go to that restaurant think through what the waiter is likely to say to you. Think of what phrases you are going to use.
90. Much communication comes through body language and gesture. These can be different between cultures and countries. For example, the two-fingered "V" for victory symbol is fine palms-out. If you make it with you palm facing toward you, you'll offend a British person. It means…well, you ask a British person and find out for yourself!
91. The easiest one — Sleep! You'll learn more after a good night's sleep. You'll be able to concentrate more.
92. Take an English course in an English-speaking country.
93. If you studying abroad, mix with people from other countries not only people from your own country. It's not a good idea for you to live in a shared house with people from your own country. Enjoy a more cultural experience by spending time with other nationalities.
94. Have you thought about getting a job or doing an internship abroad?
95. Get yourself a qualified teacher. Who wants to learn wrong things?
96. Nobody can learn all of the English language. No need to worry about trying. A useful shortcut to learning is that in English we have lots of words that have the same pronunciation, but a different spelling and meaning. For example, 'come here' has the same pronunciation as, 'I can hear the birds'. You might find it easier to build vocabulary by knowing the different meanings.
97. Once you have a basic level of English explore the different ways you can say the same thing. This makes your English more interesting to the listener and it shouldn't be too difficult for you because you already know the basics. For example, how many ways can we say, 'Goodbye 'in English?
98. When you are on your English course, be prepared for your class. Do your homework as soon as possible and hand it in on time. Review your notes and your last lesson a few minutes before the class. Doing this will refresh your memory and you'll be warmed up for lesson.
99. Do not get distracted in class. Focus on the lesson, don't stare out of the window. Don't be late, arrive a few minutes before the start of the lesson. Don't sit next to people who won't speak to you in English. Switch off your phone. Be organised, remember to take your textbook, notebook and pen.
100. Find a comfortable, peaceful place for quiet study. You need somewhere where you can focus 100%.

# తెలివి తక్కువ

## (బాలల కథ)

**చ**క్రధర పురమనే పట్టణమున న్యాయాధీశుడు అనే మహారాజు పరిపాలిస్తూ ఉండేవాడు. అతని పాలనలో ఆ పట్టణ ప్రజలు సుశాంతులతో జీవిస్తూ ఉండేవారు. న్యాయాధీశుడు ప్రజలను కన్న బిడ్డల వలె సంరక్షిస్తూ, ఏ బాధలు లేకుండా పాలన చేస్తూ ఉండేవాడు. ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా, పరిష్కరించడానికే ఎక్కువ సమయము కేటాయించుచు, పాలన జరిపేవాడు. ఆ పట్టణములో ఎటువంటి తగాదాలు ఏర్పడినా తీర్పు చెప్పడంలో వివక్షత చూపకపోవడం వలన, న్యాయాధీశుని కీర్తి దశ వ్యాపించింది. పక్షపాతము వహించకుండా, దోషిని నిర్ణయించి, శిక్షించేవాడు. అందువలన ప్రజలందరూ వారి మధ్యన వచ్చిన తగాదాలను రాజు గారిముందుంచి, న్యాయాన్ని పొంది మహానందముగా జీవించేవారు.

అదే పట్టణములో విజ్ఞానంద, అజ్ఞానంద అనే ఇద్దరు అన్నదమ్ములుండే వారు. అజ్ఞానంద పేరుకు తగ్గట్టుగా మూర్ఖుడు. ప్రతి విషయంలోనూ, తనకు తెలియకపోయినా వితండ వాదన

చేస్తుంటాడు. తాను తానుపట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అన్నట్లు ఉంటుంది అతని వాదన. ఏ నిజాన్ని ఒప్పుకోకుండా వాదిస్తూనే ఉంటాడు. ఎవరెన్ని చెప్పినా వినడు. అవతల వాడు విసుగు పోయి, ఇంకను వేరే గతిలేక వాదన ముగించిన పదప, అదే గెలుపని భావించి ఆనందిస్తూ ఉంటాడు. ఇక విజ్ఞానంద మహా తెలివైన వాడు. ప్రతి విషయాన్ని అర్థం చేసుకొని ప్రవర్తించే వాడు. ఏ సంగతి పూర్తిగా తెలియకుండా, ఏ నిర్ణయానికి రాడు. పూర్తి జ్ఞానము పొందిన తర్వాతనే, దేని గురించైనా మాట్లాడానికి ముందుకు వచ్చేవాడు. అజ్ఞానంద గుణములు విని ప్రజలు చీదరించుకొనే వారు. విజ్ఞానందను పట్టణ ప్రజలు ఎక్కువగా గౌరవించే వారు. ఒక రోజు అన్నదమ్ములు ఇద్దరూ, కాలక్షేపానికి పూలవనములో విహరిస్తూ ఉండగా, అజ్ఞానంద ఆకాశము వైపు చూసి, "సోదరా! ఆకాశములో చంద్రడు ఎంత అందముగా ఉన్నాడు. చాలా సుందరముగా కనిపిస్తున్నడుగా" అని ప్రస్తావించాడు. విజ్ఞానంద తన సోదరుని మాటలు విని, ఒక సారి తలయెత్తి ఆకాశమువైపు చూసాడు. ఆకాశములో సూర్యుని మబ్బులు కమ్ముకొని ఉండడం వలన తీవ్రత తగ్గి, చందమామ వలె కనిపించడం గమనించాడు. "అదేమిటి సోదరా! సుర్యుదుని పట్టుకొని చంద్రుడు అంటున్నావు?. పరిహాసానికైన ఒక హద్దు ఉండాలి కదా! " అని చెప్పి వివరించాడు. అజ్ఞానంద కోపంగా విజ్ఞానంద వైపు చూస్తూ, "సోదరా! ఆకాశములో నాకు కనిపిస్తున్నది సూర్యుడు కాదు, చంద్రుడే. నీకు తెలిస్తే మాట్లాడు, లేకుంటే ఊరకుండు అని గద్దించాడు. విజ్ఞానందకు కూడా కోపమువచ్చింది. " చూడు సోదరా! ఆకాశములో ఉన్నది చంద్రుడు కాదు సూర్యుడు నా మాట విను "మరో సారి చెప్పాడు విజ్ఞానంద. అజ్ఞానంద అంగీకరించలేదు. "తెలివి తక్కువగా మాట్లాడకు విజ్ఞానందా!, నా మాటకు తిరుగులేదు. ఆకాశములో ఉన్నది చంద్రుడు. ఈ విషయమును రుజువు చేయడానికి నేను దేనికైనా సిద్ధమే" అని పంతముతో మాట్లాడాడు అజ్ఞానంద. విజ్ఞానందకు అర్థమైంది. మూర్ఖంగా మాట్లాడుతున్నాడని, బావించాడు. ఒప్పుకుంటే, తాను బలహీన పడిపోతానని తలంచి, కట్టలు తెన్చుకుంటున్న అఆగ్రహంతో "ఆకాశములో ఉనంది సూర్యుడని నిరూపించడానికి, నేనూ సిద్ధమే " అన్నాడు. ఈ విధంగా సోదరులిద్దరూ చాలా సేపు వాదించుకొని, చివరకు ఒక నిర్ణయానికి వచ్చారు. ఇప్పుడే రాజు గారి వద్దకు వెళ్లి అతనినే తీర్పు కోరి, ఎవరు తెలివి తక్కువవారో? తెలిసికొని, తెలివి తక్కు వ వారు, తెలివైన వారికి, వంద వరహాలు చెల్లించుటకు నిర్ణయించుకున్నారు. నిర్ణయం ప్రకారం రాజు గారి దగ్గరికి చేరుకున్నారు, సోదరులిదదరు. "మహారాజా! ఆకాశములో ప్రస్తుతం ఉన్నది సూర్యుడు అని అంటుంటే, నా సోదరుడు కాదు చంద్రుడు అని అంటున్నాడు, ఎంత చెప్పిన ఒప్పుకోడం లేదు. అతనే తెలివి తక్కు వ వాడని నేను వాదిస్తున్నాను, తమేరే నయం చెప్పవలెను." అని వివరించాడు విజ్ఞానంద, మహారాజు న్యా యాధీశునికి. విజ్ఞానంద మాటలు విన్న మహారాజు, ఒక్క సారిగా ఆచర్యపడి, అజ్ఞానంద వైపు చూసాడు. అజ్ఞానంద ఏదో చెప్పా బోతుండగా, చేయెత్తి వారించాడు. ఇంక నీవేమి చెప్పనవసరములేదు అన్నట్టుగా. మహారాజు న్యాయాధీశుడు ఆలోచనలో పపడ్డాడు. సభలో ఉన్న వారందరికి, విషయం అర్థమైంది.. పట్టపగలు చ్నద్రుడు ఎలా ఉంటాడు. అజ్ఞానంద మూర్ఖుడు అని అందరికి తెలిసిన విషయమే, కాబట్టి తీర్పులో అజ్ఞానంద తెలివి తక్కు వ వాడని, రాజు గారు నిర్ణయిస్తారని భావించారు అందరూ. రాజు గారు కొంతసేపు ఆలోచించిన తరువాత "విజ్ఞానందా! ఈ విష్యములో నీవే తెలివితక్కువ వాడివి. తక్షణమే అందరూ ఇక్కడ నుండి వెళ్ళిపొండి" అని తీర్పు చెప్పి ఆదేశించాడు మహారాజు. సభలో ఉన్న వారందరు అవాక్కైనారు. రాజు గారి ఆజ్ఞానుసారము సభ ముగసింది. బయటికి వచ్చిన విజ్ఞానందకు జరిగన పరాభవం తలచుకొని బాధ పడాడడు. అనుకున్న పందెము ప్రకారము, సోదరుడు అజ్ఞానందకు వంద వరహాలు చెల్లించాడు. కాని రాజు గారు, తనను తెలివి తక్కువ వాడిగా ఎందుకు నిర్ణయించారో అర్థం కాక సతమతమయ్యాడు. ఆ రాత్రి విజ్ఞానందకు నిద్ర పట్టలేదు. పట్టపగలు చంద్రుడు ఎలా వస్తాడు?. రాజు గారు ఆ విధంగా ఎలా తీర్పు చెబుతారు?. తలమునకలయ్యాట్టు ఆలోచించినా అర్థం కాలేదు. మరుసటి రోజు రాజు గారిని ఒంటరిగా కలవాలని నిర్ణయించుకొని నిద్ర పోయాడు. ఆ మరునాడు రాజు గారు ఒంటరిగా ఉన్న సమయమున, రాజు గారుముందుకు వెళ్లి, చేతులు కట్టుకొని నిలబడతాడు. రాజు గారు విజ్ఞానందను చూచి, "ఎందుకు వచావు?" అని అడిగారు. విజ్ఞానంద భయ భయముతో రాజు గారితో "రాజా ! పట్టపగలు ఆకాశములో చంద్రుడు ఉండదు కదా!. మరి చంద్రుడని చెప్పిన అజ్ఞానందను కాదని, నన్ను తెలివితక్కువ వాడిగా ఎందుకు నిర్ణయించారో తెలుసుకోవాలని ఉంది." అని వేడుకున్నాడు. రాజు గారు చిరునవ్వు నవ్వి, "విజ్ఞానంద! నీవు మహా తెలివైన వాడవని భావించాను, కానీ అన్ని తెలిసిన నీవు మూర్ఖుడైన వానితో వాదించి, చాలా సమయము వృధా చేసుకున్నావు. సంఘములో నిజమైన తెలివి తక్కువ వాడు ఎవరంటే పంతముతో మూర్ఖులతో వాదించి, సమయాన్ని వృధా చేసుకున్నవారే. విజ్ఞానందకు జ్ఞానోదయమయింది. తన అవివేకమునెరిగి నిష్క్రమించాడు.

...... శ్రీ సి.హెచ్. చిన సూర్య నారాయణ,
విశ్రాంత గ్రేడ్II ప్రధానోపాధ్యాయులు.



# డైట్ లో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

జాతీయ బాలిక దినోత్సవాన్ని జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమిలిపట్టణం నందు 2023 జనవరి 24 న ఘనంగా నిర్వహించడమైనది.



ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు శ్రీ యు. మాణిక్య నాయుడు గారు మాట్లాడుతూ భారతదేశంలోని ఆడపిల్లలకు మద్దతు ఇవ్వడం మరియు వారికి అనేక అవకాశాలను అందించడం అనే లక్ష్యంతో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని, బాలికా సాధికారత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అలాగే లింగ వివక్షత లేని సమాజ స్థాపనకు కృషి చేయాలని చాత్రోపాధ్యాయులను కోరారు.



వైస్ ప్రిన్సిపల్ శ్రీ L. సుధాకర్ మరియు విశ్రాంత అధ్యాపకులు శ్రీ మృత్యుంజయ రావులు మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ఉన్న లక్ష్యం భారతదేశ బాలికలకు అండగా ఉంటామని చెబుతూనే, అవకాశాలను అందించడం, ఆడపిల్లల హక్కుల గురించి అవగాహన కల్పించడం, బాలిక విద్య యొక్క ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం మరియు పోషణపై అవగాహన పెంచడం వంటివి దీని లక్ష్యాలుగా ఉన్నాయని అన్నారు. అంతేకాకుండా, ఆడ శిశుహత్య నుంచి లింగ అసమానత నుండి లైంగిక వేధింపుల సమస్యలను తొలగించడం, బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలను ఎత్తిచూపడం, ఆడపిల్లల హక్కులు, విద్య, ఆరోగ్యం మరియు పోషణ



యొక్క ప్రాముఖ్యతతో సహా అవగాహనను ప్రోత్సహించడం దీని వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం అని, ఈ రోజుల్లో కూడా లింగ వివక్ష అనేది బాలికలు లేదా మహిళలు జీవితాంతం ఎదుర్కొనే ప్రధాన సమస్యగ ఉందన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని మొట్టమొదట 2008లో మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించిందని, ఈ రోజు యొక్క ఉద్దేశ్యం ను, మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న లింగ ఆధారిత వివక్ష గురించి అవగాహన కల్పించడం మరియు బాలికల పట్ల వైఖరిలో మార్పు



తీసుకురావడం ముఖ్యమని శ్రీ ఎస్ కె అల్లావుద్దీన్ అన్నారు. దేశంలో ఆడపిల్లల సంక్షేమం కోసం అమలవుతున్న




పథకాలు అయిన బేటీ బచావో బేటీ పఢావో, సుకన్య సమృద్ధి యోజన, బాలికా సమృద్ధి యోజన, ధనలక్ష్మి పథకం గురించి వారికి తెలియ జేయాలన్నారు. ఈ సందర్భంగా భీమునిపట్నం వీధుల్లో



ర్యాలీ గా తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం శ్రీమతి పి. హరిణి అధ్వర్యంలో చాత్రోపాధ్యాయులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

.... రెయ్యి హేమలత. మొదటి సెమిస్టర్.




సైన్స్.. మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేము. ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నది, నడిపిస్తున్నది, సైన్స్ మాత్రమేనన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నవంబరు 26 న ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ సీ 54 ప్రయోగం విజయవంతమైన విషయం తెలిసిందే. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ప్రయోగించిన పీఎస్ఎల్వీ సీ-54 రాకెట్ ద్వారా 9 ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపించారు. ఈవోఎస్ శాట్-6 సహా 8 నానో ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ సీ-54 నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా మోసుకెళ్లింది. ఇది ఇస్రో పీఎస్ఎల్వీలో 24 వ ప్రయోగం కావడం చెప్పుకోదగ్గ విశేషం. నవంబరు నెలలో దేశంలోనే తొలి ప్రైవేట్ రాకెట్‌ను ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ప్రైవేట్ సంస్థ అభివృద్ధి చేసిన రాకెట్ విక్రమ్ - Sను.. విజయవంతంగా నింగిలోకి పంపింది. అలాగే, గగన్‌యాన్ ప్రయోగం కోసం కూడా వ్యోమగాములను సురక్షితంగా భూమికి తీసుకొచ్చే మాడ్యూల్‌ను కూడా నిర్వహించి విజయం సాధించి భారత దేశం పురోభిస్తుంది.

భౌతికశాస్త్రంలో సర్ సీవీ రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా.. ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే (February 28 National Science Day) నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. సైన్స్ డే నిర్వహించుకోవడానికి గల ప్రధాన కారణం ఏంటంటే.... భారత శాస్త్రవేత్త సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారు. ఆ రోజును పురస్కరించుకొని దేశంలో జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహిస్తారు.

సీ.వీ. రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతికశాస్త్ర పరిశోధకుడు చంద్రశేఖర్ వెంకటరామన్ 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా ఆ తేదిని 'జాతీయ సైన్స్ దినం'గా ప్రభుత్వం ప్రకటించింది. 1888 నవంబరు 7 న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో చంద్రశేఖర్ అయ్యర్, పార్వతి అమ్మాళ్ దంపతులకు జన్మించిన రామన్ మన విశాఖపట్నంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి చిన్ననాటి నుంచే విజ్ఞాన శాస్త్ర విషయాలపై అమితాసక్తిని ప్రదర్శించేవారు. తండ్రి కూడా భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కావడంతో దానిపై మరింత కుతూహలం పెంచుకున్నారు. తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ తన 12వ ఏట మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఫిజిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఆ తర్వాత మద్రాస్ యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఆ సబ్జెక్టులో గోల్డ్ మెడల్ సాధించిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. పద్దెనిమిదేళ్ల వయసులో కాంతికి సంబంధించిన ధర్మాలపై రామన్ రాసిన పరిశోధనా వ్యాసాలు లండన్ నుంచి వెలువడే ఫిలసాఫికల్ మేగజైన్‌లో ప్రచురిత మయ్యాయి. పరిశోధనల పట్ల అయనకున్న అభిరుచిని గమనించిన అధ్యాపకులు ఇంగ్లాండు వెళ్లాలని సలహా ఇచ్చారు. అయితే ప్రభుత్వం నిర్వహించిన వైద్య పరీక్షలో ఆయన ఆరోగ్యం ఇంగ్లాండు వాతావరణానికి సరిపడదని తేల్చడంతో ప్రయాణాన్ని విరమించుకున్నాడు. ఆ తర్వాత ఉద్యోగం కోసం ఫైనాన్స్ విభాగంలో చేరిన సీవీ రామన్ 1907లో ఉద్యోగ రీత్యా కలకత్తాకు బదిలీ అయ్యారు. అక్కడ ఇండియన్ సైన్స్ అసోసియేషన్‌కు రోజూ వెళ్లి పరిశోధనలు చేసుకునేవారు. రామన్ ఆసక్తిని గమనించిన కలకత్తా విశ్వవిద్యాలయం ఉపకులపతి అశుతోష్ ముఖర్జీ బ్రిటీష్ ప్రభుత్వానికి లేఖ రాశారు. రామన్ పరిశోధనలను పూర్తి కాలానికి వినియోగించుకుంటే బాగుంటుందని ఆ లేఖలో సూచించారు. అయితే బ్రిటీష్

ప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. దీంతో ఉద్యోగానికి రాజీనామా చేసిన రామన్ పరిశోధనలపై పూర్తిస్థాయి సమయాన్ని వెచ్చించాడు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణులై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఒకసారి కలకత్తాలో వీధుల్లో తిరుగుతుండగా బౌబజారు స్ట్రీట్ దగ్గర ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ అనే బోర్డు చూశాడు. ఆ సంస్థ కార్యదర్శి డాక్టర్ అమృతలాల్ సర్కార్‌ను కలిసి పరిశోధన చేయడానికి అనుమతిని పొందాడు. అతని తల్లి పార్వతి అమ్మాళ్ వీణను అద్భుతంగా వాయించేది. అందుకే రామన్ తొలి పరిశోధనలు వయొలిన్, వీణ, మృదంగం లాంటి సంగీత వాయిద్య పరికరాలపై సాగింది. విజ్ఞాన పరిశోధనలపై తృష్ణతో ఉద్యోగానికి రాజీనామా చేసి కలకత్తా యూనివర్సిటీలో ఫిజిక్స్ ప్రొఫెసరుగా చేరారు. తను అధ్యయనం చేసిన సంగీత పరికరాల శబ్ద రహస్యంపై 1921లో లండన్‌లో ఉపన్యాసాలు ఇచ్చాడు. శ్రోతల్లోని ఓ వ్యక్తి ఇలాంటి అంశాలతో రాయల్ సొసైటీ సభ్యుడవు కావాలనుకుంటున్నావా అంటు హేళన చేశాడు. దీంతో రామన్‌కు పరిశోధనలపై మరింత పట్టుదల పెరిగింది. శబ్దశాస్త్రం నుంచి తన పరిశోధనలను కాంతివైపు మళ్లించాడు. ఇంగ్లాండు నుంచి తిరిగొస్తూ ఓడలో ప్రయాణిస్తున్నప్పుడు ఆకాశం, సముద్రం నీరు రెండూ నీలిరంగులో ఉండటాన్ని ఆసక్తితో గమనించాడు. అప్పటిదాకా అనుకుంటున్నట్లు సముద్రపు నీలం రంగుకు కారణం ఆకాశపు నీలిరంగు ప్రతిబింబంగా ఏర్పడటం కాదని.... సముద్రపు నీటి గుండా కాంతి ప్రవహించేటప్పుడు కాంతి పరిక్షేపణం చెందడమే కారణమని ఊహించాడు. కలకత్తా చేరుకోగానే తన ప్రాకల్పనలను నిరూపించడానికి ద్రవాలు, వాయువులు, పారదర్శక ఘనపదార్థాల కాంతి పరిక్షేపణం గురించి పరిశోధనలు చేశారు. ఈ పరిశోధనలో యువ శాస్త్రవేత్తలైన కె.ఆర్. రామనాథన్,



కె.యస్. కృష్ణన్ ఆయనకు అండగా నిలిచారు. 1927 ఏడాదికి భౌతికశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతి పొందిన కాంప్టన్ ఎక్స కిరణాలు పరిశోధన నిజమైనపుడు, కాంతి విషయంలోనూ నిజం కావాలంటూ ఆలోచనలో పడ్డాడు. ఆ ఆలోచనే రామన్ ఎఫెక్టుకు దారితీసింది. అధునాతనమైన పరికరాలు లేకపోయినా తన ఆలోచనకు ప్రయోగ రూపంలో జవాబు లభిస్తుందని నమ్మకంగా ఉన్న రామన్ అనుకున్నట్లుగానే 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నాడు. పారదర్శకంగా ఉన్న ఘన, ద్రవ, వాయు పదార్థాల గుండా కాంతి ప్రసరించినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుందని రామన్ ఎఫెక్ట్ ద్వారా నిరూపించాడు. ఈ దృగ్విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో వెల్లడించాడు. దీంతో బ్రిటీష్ ప్రభుత్వం 1929లో నైట్‌హుడ్ బిరుదుతో రామన్‌ను సత్కరించింది. రామన్ ఎఫెక్ట్ అసామాన్యమైందని కేవలం రూ.200 కూడా విలువలేని పరికరాలతో దృగ్విషయ నిరూపణ జరగడం అద్భుతమైందని ప్రపంచ శాస్త్రజ్ఞులందరూ కొనియాడారు. ఈ పరిశోధనను గుర్తించిన రాయల్ స్వీడిష్ అకాడమీ భౌతికశాస్త్రానికి 1930లో నోబెల్ బహుమతి ప్రధానం చేసింది. సైన్స్‌కు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం ఆయనకు 1954లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించింది. చివరి వరకు భారతదేశంలో సైన్స్ అభివృద్ధికై పాటుపడ్డ ఆయన 1970 నవంబర్ 21 కన్నుమూశారు.

* కోల్‌కతాలోని ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్ ప్రయోగశాలలో పనిచేస్తున్నప్పుడు, భౌతిక శాస్త్రవేత్త CV రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారు.
* ఫిబ్రవరి 28, 1928న, భారతీయ శాస్త్రవేత్త సర్ చంద్రశేఖర వెంకట రామన్ 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్నట్లు ప్రకటించారు.
* CV రామన్ తన ఆవిష్కరణకు భౌతిక శాస్త్రంలో గౌరవనీయమైన నోబెల్ బహుమతిని అందుకున్నారు.
* ప్రఖ్యాత శాస్త్రవేత్తను గౌరవించటానికి, భారతదేశం 1987 నుండి ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటుంది.
* 1954లో, CV రామన్‌కు భారతదేశంలో అత్యున్నత పౌర పురస్కారం అయిన భారతరత్న లభించింది.
* C V రామన్ కాంతి వెదజల్లే రంగంలో నిపుణుడు మరియు ఎల్లప్పుడూ పరిశోధనలో నిమగ్నమై ఉండేవాడు.
* ప్రొఫెసర్ రామన్ తన విద్యా జీవితంలో చాలా వరకు అగ్రశ్రేణి విద్యార్థి, మరియు అతను ధ్వని శాస్త్రం మరియు ఆప్టిక్స్ రంగాలకు గణనీయమైన కృషి చేసాడు.
* CV రామన్ కూడా గొప్ప ఉపాధ్యాయుడు, మరియు 1917లో రాజాబజార్ సైన్స్ కాలేజీలో ఫిజిక్స్‌లో మొదటి పాలిట్ ప్రొఫెసర్‌గా ఎంపికయ్యారు....



నవంబరు 26 ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ సీ 54 ప్రయోగం విజయవంతమైన విషయం తెలిసిందే. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ప్రయోగించిన పీఎస్ఎల్‌వీ సీ-54 రాకెట్ ద్వారా 9 ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపించారు. ఈవోఎస్ శాట్-6 సహా 8 నానో ఉపగ్రహాలను పీఎస్ఎల్‌వీ సీ-54 నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా మోసుకెళ్లింది. ఇది ఇస్రో పీఎస్ఎల్వీలో 24 వ ప్రయోగం కావడం చెప్పుకోదగ్గ విశేషం.




భారత స్వాతంత్ర్యోద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర ప్రత్యేకమైనదని, ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించి ఆర్మీని ఏర్పాటు చేశాసి, రష్యా, జపాన్ తదితర దేశాల సాయంతో బ్రిటిషర్లను ఓడించడానికి ప్రయత్నాలు చేశారని, కానీ అనూహ్య రీతిలో ఆ కల నెరవేరకుండానే కన్నుమూసిన భారత మాత ముద్దు బిడ్డ అని డైట్ వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ అన్నారు. భీమిలి డైట్ లో జనవరి 23 న జరిగిన బోస్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సోషల్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన ఎన్నో కష్టాలు పడ్డారని, తన జీవితాన్నే దేశం కోసం త్యాగం చేసారని,



ఆర్మీని ఏర్పాటు చేసి బ్రిటిషరులపై యుద్ధం ప్రకటించి భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని మరో మలుపు తిప్పిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి (జనవరి 23) ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఆ రోజును 'పరాక్రమ్ దివస్' గా నిర్వహిస్తుందని అన్నారు. అనేకుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వాతంత్ర్యం అనుభవిస్తున్నామని, వారి స్ఫూర్తితో నేడు సమాజంలో గల అనేక రుగ్మతలను రూపుమాపగల సాహసం చేయాలని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు జి.జి.యస్. నాగేశ్వరరావు, గొట్టేటి రవి, యం.మహాలక్ష్మి, జె.మాధవి తదితరులు పాల్గొన్నారు.






సృష్టిలోని జీవరాసులలో అన్నిటికన్నా ప్రత్యేకత కలిగిన జీవిగా మానవునికి విశిష్ట స్థానం ఉంది. దానికి కారణం బాషే. ఆ భాష మానవులు తన తల్లి కడుపులో నుండి వినడం ద్వారా, స్పందించడం ద్వారా నేర్చుకుంటారు. అదే మాతృభాష. ఈ భూమి మీద మానవులు సుమారుగా 7000 భాషలు మాట్లాడుతున్నారు. భాష అనేది వారి యొక్క భౌగోళిక ప్రాంతం మరియు వంశపారంపర్యం వలన ఏర్పడే నడవడిక, ఆచారాలు, అలవాట్లు పై ఆధారపడుతుంది. సాధారణ ప్రజానీకం తమ దైనందిన జీవన వ్యవహారాలన్నీ వారి మాతృభాషలోనే కొనసాగిస్తారు. 1947 ఆగస్టు 14 న అఖండ భారతావని నుండి పాకిస్తాన్ తూర్పు పశ్చిమ పాకిస్తాన్ లు గా విడిపోయింది. తూర్పు పాకిస్తాన్లో ప్రజలు ఎక్కువమంది బెంగాలీ భాష మాతృభాషగా కలిగిన వారు. పాకిస్తాన్ అధికార భాష ఉర్దూ. తూర్పు పాకిస్తాన్ ప్రజలు ఉర్దూతో పాటు తమ

మాతృభాష అయిన బెంగాలీని కూడా రెండవ జాతీయ భాషగా ప్రకటించాలి అని పోరాటం మొదలుపెట్టారు. ఆ ఉద్యమంలో ఎన్నో విద్యార్థి సంఘాలు కూడా పాల్గొన్నాయి. **1952 ఫిబ్రవరి 21న** పాకిస్తాన్ ప్రభుత్వం ఈ పోరాటం చేస్తున్న తూర్పు పాకిస్తాన్ ప్రజలపై కాల్పులు జరిపింది. ఈ కాల్పులలో ఇద్దరు పౌరులు మరణించారు. ఈ సంఘటన అంతర్జాతీయంగా మాతృభాష యొక్క ఉనికిని గుర్తించేలా చేసింది. యునెస్కో వీరి త్యాగ ఫలితంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరపాలని ప్రకటించింది. నాటి బెంగాలీ భాషా ఉద్యమం మరియు ఇతర కారణాల ఫలితంగా తూర్పు పాకిస్తాన్ తదుపరి 'బంగ్లాదేశ్' అనే ఒక ప్రత్యేక దేశంగా ఆవిర్భవించింది. నాటి నుండి అంతర్జాతీయంగా అన్ని దేశాలు రాష్ట్రాలు వారి యొక్క మాతృభాషను గౌరవిస్తూ ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాలను జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. మాతృభాష అనేది మనిషికి జ్ఞాననేత్రం. ఇతర భాషల అభ్యసనం మనిషి మనుగడకు, ఎదుగుదలకు కారణం అయినా మాతృభాష మాత్రం మానవుని శ్వాస.

అమ్మను పూజించు - అమ్మ భాషను గౌరవించు.

**....ఎం. మహాలక్ష్మి, అధ్యాపకురాలు,**
**ప్రభుత్వ డైట్, భీమిలి పట్నం.**




జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం నందు జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 26 ఉదయం ప్రిన్సిపాల్ ఈ మాణిక్యం నాయుడు పతాకావిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ తెలియపరుస్తూ 'మన దేశం - మన రాజ్యాంగం - మన పాలన' విశిష్టతను, దాని కొరకు రాజ్యాంగ పరిషత్ నిర్వహించిన పాత్రను వివరించారు. అంతకుముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత బాపూజీ, సర్వేపల్లి రాధాకృష్ణ పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ దేశభక్తి గీతాలు ఆలపించారు. దేశభక్తి పాటలకు నృత్యాలు చేశారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అందజేశారు. అధ్యాపకులు సరిపల్లి త్రినాధరావు సారధ్యంలో రెండు రోజుల ముందుగానే ఛాత్రోపాధ్యాయులు, అధ్యాపకులు వేడుకల కోసం వివిధ రకాలైన ఏర్పాట్లు చేసి ఉన్నారు. అనంతరం భీమునిపట్నం వీధులలో తిరంగా యాత్రలో పాల్గొన్నారు.





















## Status of implementation of Learning Improvement Programme (L.I.P.)- January 2023

...*G.G.S. Nageswara Rao*, English Faculty, Govt. DIET.

**W**e all know that the Learning Improvement Programme (L.I.P.), which is a quality improvement programme for Classes VI to VIII in the 10 districts of A.P. since November 2023. In the last week of November the District Level Training programme for the identified D.R.P.s through blended mode and consequently the D.R.P.s oriented the teachers handling Telugu, English, Mathematics, Science and Social in Classes VI to VIII across the district. The state level inauguration of the programme is also done in the last week of November in ZPHS, Narava of Pendurthy Mandal. All the teachers have conducted the base line test for the students of classes VI to VIII in 5 subjects. The objective of L.I.P is that there should be a shift in the teaching learning progress. As many of the students in the U.P. Level are not able to read and comprehend in Telugu and English, Unable to speak simple sentences in English, Unable to write simple own sentences in Telugu and English.



All the teachers teaching classes VI to VIII are advised to focus on Foundational Literacy & Numeracy (FLN) and spoken English. Hence the teachers are advised to give more focus on practice rather than teaching. Many of the students also do not possess the required pre requisites required for the class and also not attaining the class specific learning outcomes. Hence the teachers are suggested to divide the total periods into teaching periods and practice periods. They are further suggested to follow certain class room strategies like mind mapping, reading aloud, dictation, key words reading, similar lines reading, sub text generation, synopsis writing etc. by following whole class, group and individual tasks. The teachers are suggested to design specific tasks for the slow learners to improve their current level to the next higher level.



The DIET principal and the faculty have visited number of schools and the DIET principal has conducted a review meetings with the DRPs of Visakhapatnam and Anakapalli districts and shared the observations of the visits of the DIET faculty. The District Resource Persons (D.R.P.) have formed into teams and stared visiting schools to provide on job support and to monitor the implementation of the programme. 25 D.R.P. Teams in each district are constituted which includes the Head Masters and senior School Assistants .The teams have visited the schools and monitored the effectiveness of the programme by providing on job support to the teachers and students. These teams will visit the schools in the coming months also to ascertain the progress of the students. To materialize this subject wise school complexes are renovated.















## వివిధ పాఠశాలల్లో డైట్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకుల పర్యవేక్షణ























**పరీక్షా పే చర్చా** (PPC) 6వ సారి, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జనవరి 27న న్యూఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులతో సంభాషించారు. ఇంటరాక్షన్‌కు ముందు వేదిక వద్ద ప్రదర్శించిన విద్యార్థుల ప్రదర్శనలను కూడా ఆయన తిలకించారు. పరీక్షా పే చర్చా అనేది ప్రధానమంత్రి చేత రూపొందించబడింది, దీనిలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు జీవితం మరియు పరీక్షలకు సంబంధించిన వివిధ అంశాలపై అతనితో సంభాషిస్తారు. PPC యొక్క ఈ సంవత్సరం ఎడిషన్‌లో 155 దేశాల నుండి ఈ సంవత్సరం సుమారు 38.80 లక్షల రిజిస్ట్రేషన్‌లు జరిగాయి.



సభలో ప్రసంగించిన ప్రధాన మంత్రి, రిపబ్లిక్ డే వేడుకల సమయంలో పరీక్ష పే చర్చ జరగడం ఇదే తొలిసారి అని, ఇతర రాష్ట్రాల నుంచి న్యూ ఢిల్లీకి వచ్చిన వారికి కూడా రిపబ్లిక్ డే సందర్భం వచ్చిందని పేర్కొన్నారు. పరీక్షా పే చర్చా యొక్క ప్రాముఖ్యతను స్వయంగా ప్రధానికి తెలియజేసిన ఆయన, కార్యక్రమంలో భాగంగా సంధించిన లక్షలాది ప్రశ్నలను ఎత్తిచూపారు మరియు ఇది భారతదేశంలోని యువ తరాల మనస్సులలో తనకు అంతర్దృష్టిని ఇస్తుందని అన్నారు. "ఈ ప్రశ్నలు నాకు నిధి లాంటివి" అని ప్రధాన మంత్రి అన్నారు. రాబోయే సంవత్సరాల్లో సామాజిక శాస్త్రవేత్తలు విశ్లేషించగల ఈ ప్రశ్నలన్నింటినీ సంకలనం చేయాలనుకుంటున్నారని, అలాంటి డైనమిక్ సమయంలో యువ విద్యార్థుల మనస్సు గురించి మాకు వివరణాత్మకంగా అందించాలని ఆయన సూచించారు.

తమిళనాడులోని మదురైకి చెందిన శ్రీమతి అశ్విని కేంద్రీయ విద్యాలయ విద్యార్థిని, ఢిల్లీలోని కెవి, పితంపురానికి చెందిన నవతేజ్, పాట్నాలోని నవీన్ బాలికా స్కూల్‌కు చెందిన ప్రియాంక కుమారిలు పేలవమైన మార్కుల విషయంలో కుటుంబాన్ని నిరుత్సాహపరుస్తుందని అడిగిన ప్రశ్నకు ప్రధాని సమాధానమిచ్చారు. కుటుంబ అంచనాలు, సామాజిక స్థితికి సంబంధించిన అంచనాల ఇలాగ ఉంటే అది ఆందోళనకరమని ఆయన అన్నారు. శ్రీ మోదీ పనితీరులో ఎప్పటికప్పుడు పెరుగుతున్న ప్రమాణాలు మరియు ప్రతి విజయంతో పెరుగుతున్న అంచనాల గురించి కూడా మాట్లాడారు. చుట్టుపక్కల ఉన్న నిరీక్షణల వలయంలో కూరుకుపోవడం మంచిది కాదని, ఒక వ్యక్తి యొక్క అంతరంలోకి చూడాలని

మరియు తన లక్ష్యం తన స్వంత సామర్థ్యాలు, అవసరాలు, ఉద్దేశాలు మరియు ప్రాధాన్యతలతో అనుసంధానించాలని ఆయన అన్నారు. క్రికెట్ ఆటను ఉదాహరణగా చూపుతూ, ప్రేక్షకులలో చాలా మంది సిక్స్ లేదా ఫోర్ కోసం ప్రాధేయపడినప్పటికీ బ్యాటింగ్‌కు వెళ్లే బ్యాట్స్‌మన్ ఎటువంటి ఆందోళన చెందకుండా ఉంటాడని ప్రధాని అన్నారు. క్రికెట్ మైదానంలో బ్యాట్స్‌మెన్ దృష్టికి మరియు విద్యార్థుల మనస్సుకు మధ్య ఉన్న సంబంధాన్ని గీయడం ద్వారా ప్రధాన మంత్రి, మీరు ఏకాగ్రతతో ఉంటే అంచనాల ఒత్తిడిని తొలగించవచ్చు అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై అంచనాలతో భారం మోపవద్దని, విద్యార్థులు తమ సామర్థ్యాన్ని బట్టి తమను తాము ఎప్పుడూ విశ్లేషించుకోవాలని ఆయన కోరారు. అయితే, ఒత్తిళ్లను విశ్లేషించి, తమ సామర్థ్యానికి న్యాయం చేస్తున్నారో లేదో చూడాలని ఆయన విద్యార్థులకు చెప్పారు. అటువంటి పరిస్థితిలో ఈ అంచనాలు మెరుగైన పనితీరును పెంచుతాయి అన్నారు.




## అక్రమంగా పరీక్షలలో అడ్డదారులను ఎంచుకోవడం

బస్తర్‌లోని స్వామి ఆత్మానంద ప్రభుత్వ పాఠశాల నుండి 9వ తరగతి చదువుతున్న రూపేష్ కశ్యప్ పరీక్షలలో అడ్డదారులను నివారించే మార్గాల గురించి అడిగాడు. కోణార్క్ పూరీ ఒడిశాకు చెందిన తన్మయ్ బిస్వాల్ కూడా పరీక్షలో చీటింగ్ ను అరికట్టడం గురించి అడిగారు. విద్యార్థులు పరీక్షల సమయంలో అవకతవకలను ఎదుర్కోవడానికి మార్గాలను కనుగొనే అంశాన్ని లేవనెత్తినందుకు మరియు పరీక్షలో ఇన్విజిలేటర్ ను మోసం చేయడంలో విద్యార్థి గర్వించే నైతికతలో ప్రతికూల మార్పును ఎత్తి చూపడం పట్ల ప్రధాన మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. "ఇది చాలా ప్రమాదకరమైన ధోరణి", దీని గురించి మొత్తం సమాజం ఆలోచించవలసిందిగా ఆయన కోరారు. కొన్ని పాఠశాలలు లేదా ట్యూషన్ తరగతులు నిర్వహించే ఉపాధ్యాయులు తమ విద్యార్థులు పరీక్షలలో రాణించేలా అక్రమమైన మార్గాల కోసం ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు మార్గాలను అన్వేషించడంలో మరియు చీటింగ్ మెటీరియల్‌ని సిద్ధం చేయడంలో సమయాన్ని వృథా చేయకుండా ఆ సమయాన్ని నేర్చుకునేందుకు వెచ్చించాలని ఆయన కోరారు. రెండవది, "మారుతున్న ఈ కాలంలో, మన చుట్టూ ఉన్న జీవితం మారుతున్నప్పుడు, మీరు అడుగడుగునా పరీక్షలను ఎదుర్కోవలసి ఉంటుంది", అలాంటి వ్యక్తులు కొన్ని పరీక్షలలో మాత్రమే ఉత్తీర్ణులు అవుతారని, చివరికి జీవితంలో విఫలమవుతారని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. "మోసంతో జీవితం విజయవంతం కాదు. మీరు ఒకటి లేదా రెండు పరీక్షలను క్లియర్ చేయవచ్చు కానీ అది జీవితంలో ప్రశ్నార్థకంగానే ఉంటుంది", అన్నారాయన. మోసగాళ్ల తాత్కాలిక విజయాన్ని చూసి నిరాశ చెందవద్దని కష్టపడి పనిచేసే విద్యార్థులకు ప్రధాని చెప్పారు. "పరీక్షలు వస్తాయి మరియు పోతాయి, కానీ జీవితం పూర్తిగా జీవించాలి" అని అతను చెప్పాడు. రైల్వే స్టేషన్‌లోని వ్యక్తులు ఫుట్ ఓవర్‌బ్రిడ్జ్‌ను దాటకుండా రైల్వే ట్రాక్‌లపై మార్గం ఏర్పాటు చేసి ప్లాట్‌ఫారమ్‌లను దాటే వ్యక్తులను ఉదాహరణగా ఇస్తూ, షార్ట్‌కట్‌లు మిమ్మల్ని ఎక్కడికీ తీసుకెళ్లవని ప్రధాని ఎత్తిచూపారు.

## కష్టపడి పనిచేయడం vs తెలివిగా పని చేయడం

కోజికోడ్ కేరళకు చెందిన ఒక విద్యార్థి హార్డ్ వర్క్ మరియు స్మార్ట్ వర్క్ యొక్క ఆవశ్యకత మరియు డైనమిక్స్ గురించి అడిగారు. స్మార్ట్ వర్క్‌కు ఉదాహరణగా, దాహంతో ఉన్న కాకి తన దాహం తీర్చుకోవడానికి కుండలో రాళ్ళు విసిరిన ఉపమానాన్ని ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. అతను పనిని నిశితంగా విశ్లేషించి, అర్థం చేసుకోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. మరియు కష్టపడి, తెలివిగా పని చేసే కథ నుండి నైతికతను హైలైట్ చేశారు. "ప్రతి పనిని మొదట క్షుణ్ణంగా పరిశీలించాలి" అన్నారాయన. రెండు వందల రూపాయలతో రెండు నిమిషాల్లో జీపును ఫిక్స్ చేసిన స్మార్ట్ వర్కింగ్ మెకానిక్‌ని ఉదాహరణగా చెప్పాడు, పని చేసే సమయం కంటే పని అనుభవం లెక్కించబడుతుంది. అదేవిధంగా క్రీడల్లో కూడా ప్రత్యేక శిక్షణ ముఖ్యం. చేయాల్సిన పనులపై దృష్టి సారించాలని అన్నారు. ఒక వ్యక్తి తెలివిగా మరియు ముఖ్యమైన రంగాలలో కష్టపడి పని చేయాలి.

## ఒకరి సామర్థ్యాన్ని గుర్తించడంపై

గురుగ్రామ్‌లోని జవహర్ నవోదయ విద్యాలయ నుండి 10వ తరగతి చదువుతున్న జోవితా పాత్ర అనే విద్యార్థిని సగటు విద్యార్థిగా పరీక్షలలో రాణించడాన్ని అడిగారు. తనను తాను వాస్తవికంగా అంచనా వేసుకోవాల్సిన అవసరాన్ని ప్రధాని ప్రశంసించారు. ఈ స్పృహ వచ్చిన తర్వాత, విద్యార్థి తగిన లక్ష్యాలు మరియు నైపుణ్యాలను ఏర్పరచుకోవాలని ప్రధాన మంత్రి అన్నారు. ఒకరి సామర్థ్యాన్ని తెలుసుకోవడం ఒక వ్యక్తిని చాలా సమర్థుడిగా మారుస్తుందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై సరైన అంచనా వేయాలని ఆయన కోరారు. చాలా మంది సగటు, సామాన్యులేనని, అయితే ఈ సామాన్యులు అసాధారణమైన పనులు చేసినప్పుడు కొత్త లక్ష్యాలు సాధిస్తారని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం ఒక కొత్త ఆశాకిరణంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. భారత ఆర్థికవేత్తలను, ప్రధానమంత్రిని కూడా నిష్ణాతులైన ఆర్థికవేత్తలుగా చూడలేదని, అయితే నేడు ప్రపంచ తులనాత్మక ఆర్థిక శాస్త్రంలో భారతదేశం ప్రకాశిస్తున్నదని ఆయన గుర్తు చేశారు. "మనం ఎప్పుడూ 'సగటు వారమే' అనే ఒత్తిడికి గురికాకూడదు మరియు మనం సగటున ఉన్నా కూడా మనలో అసాధారణమైనది ఏదో ఉంటుంది, మీరు చేయాల్సిందల్లా దానిని గుర్తించి, పెంపొందించుకోవడం మాత్రమే అని ఆయన అన్నారు.

## విమర్శలను ఎదుర్కోవడంపై

చండీగఢ్‌లోని సెయింట్ జోసెఫ్ సెకండరీ స్కూల్‌కు చెందిన విద్యార్థి మన్నత్ బజ్వా, అహ్మదాబాద్‌కు చెందిన 12వ తరగతి విద్యార్థి కుంకుమ్ ప్రతాప్‌భాయ్ సోలంకి మరియు బెంగళూరులోని వైట్‌ఫీల్డ్ గ్లోబల్ స్కూల్‌కు చెందిన 12వ తరగతి విద్యార్థి ఆకాష్ దరిరా 'ప్రతికూల అభిప్రాయాలను, కలిగి ఉన్న వ్యక్తులను, విమర్శించే వారిని' ఎలా ఎదుర్కోవాలని ప్రధానిని కోరారు. విమర్శ అనేది ఒక ప్రక్షాళన యజ్ఞం అని విశ్వసిస్తానని ప్రధాని నొక్కి చెప్పారు. ఫీడ్‌బ్యాక్ ఆవశ్యకతను నొక్కిచెబుతూ, మెరుగుదలల కోసం ఓపెన్ సోర్స్‌లో తన కోడ్‌ను ఉంచే ప్రోగ్రామర్ మరియు తమ ఉత్పత్తులను మార్కెట్‌లో అమ్మకానికి ఉంచే కంపెనీలు ఉత్పత్తుల్లోని లోపాలను కనుగొనమని కస్టమర్‌లను అడిగారు. మీ పనిని ఎవరు విమర్శిస్తున్నారో గమనించాలని కూడా ఆయన సూచించారు. ఈ రోజుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను నిర్మాణాత్మక విమర్శలకు బదులు అడ్డగించడం అలవాటు చేసుకున్నారని, ఈ అలవాటును మానుకోవాలని, ఇది పిల్లల జీవితాలను నిర్బంధ మార్గంలో మలచదని ఆయన కోరారు. విమర్శకుడిగా ఉండటంలో శ్రమ మరియు పరిశోధన యొక్క ప్రాముఖ్యతను కూడా ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు, అయితే నేటి యుగంలో చాలా మంది ప్రజలు విమర్శల కంటే ఆరోపణలు చేసే షార్ట్‌కట్ ధోరణిని గమనించానని. "ఆరోపణలు మరియు విమర్శల మధ్య చాలా పెద్ద అగాధం ఉంది", విమర్శలను ఆరోపణలుగా తప్పుగా భావించవద్దని ప్రతి ఒక్కరినీ కోరుతూ ప్రధాని వ్యాఖ్యానించారు.



## ఫోనులో గేమ్స్ మరియు ఆన్‌లైన్ వ్యసనంపై:

భోపాల్‌కు చెందిన దీపేష్ అహిర్వార్, పదో తరగతి విద్యార్థి ఆదితాబ్ ఇండియా టీవీ ద్వారా తన ప్రశ్నను అడిగారు, కామాక్షి రిపబ్లిక్ టీవీ ద్వారా ఆమె ప్రశ్నను అడిగారు, మరియు జీ టీవీ ద్వారా మనన్ మిట్టల్ ఆన్‌లైన్ గేమ్‌లు మరియు సోషల్ మీడియాకు వ్యసనం మరియు పర్యవసానాల గురించి ప్రశ్నలు అడిగారు. మీరు స్మార్ట్‌గా ఉన్నారా లేదా మీ గ్యాడ్జెట్ స్మార్ట్‌గా ఉందా అనేది నిర్ణయించుకోవడమే మొదటి నిర్ణయం అని ప్రధాని అన్నారు. మీరు గాడ్జెట్‌ను మీ కంటే స్మార్ట్‌గా పరిగణించడం ప్రారంభించినప్పుడు సమస్య ప్రారంభమవుతుంది. ఒకరి స్మార్ట్‌నెస్ స్మార్ట్ గాడ్జెట్‌ను తెలివిగా ఉపయోగించుకోవడానికి మరియు వాటిని ఉత్పాదకతకు సహాయపడే సాధనాలుగా పరిగణించేలా చేస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం, భారతీయుల సగటు స్క్రీన్ సమయం ఆరు గంటల వరకు ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో గాడ్జెట్ మనల్ని బానిసలుగా మార్చేస్తుంది. "దేవుడు మనకు స్వేచ్ఛా సంకల్పం మరియు స్వతంత్ర వ్యక్తిత్వాన్ని ఇచ్చాడు మరియు మన గాడ్జెట్‌లకు బానిసలుగా మారడం గురించి మనం ఎల్లప్పుడూ స్పృహతో ఉండాలి" అని ప్రధాన మంత్రి అన్నారు. చాలా

యాక్టివ్‌గా ఉన్నప్పటికీ మొబైల్ ఫోన్‌తో కనిపించడం చాలా అరుదు అని ఆయన తనదైన ఉదాహరణ చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలకు నిర్దిష్టమైన సమయాన్ని కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఒకరు సాంకేతికతను నివారించకూడదు, కానీ ఒకరి అవసరానికి అనుగుణంగా వినియోగ విషయాలకు తనను తాను పరిమితం చేసుకోవాలి. మన ప్రాథమిక నైపుణ్యాలను కోల్పోకుండా మన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని ప్రధాని అన్నారు. ఒకరి సృజనాత్మకతను కాపాడుకోవడానికి కృత్రిమ మేధస్సు ను ఈ యుగంలో పరీక్షించడం మరియు నేర్చుకోవడం కొనసాగించాలి. ప్రతి ఇంటిలో 'టెక్నాలజీ రహిత జోన్'గా ఒక ప్రాంతాన్ని గుర్తించాలని ఆయన సూచించారు. ఇది జీవితంలో మెరుగైన ఆనందానికి దారి తీస్తుంది మరియు మీరు గాడ్జెట్‌ల బానిసత్వం బారి నుండి బయటపడతారు, అని ప్రధాన మంత్రి అన్నారు.



**పరీక్షల తర్వాత ఒత్తిడి గురించి:**

జమ్మూలోని ప్రభుత్వ మోడల్ హైసెకండరీ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న నిదా అనే విద్యార్థిని ప్రశ్నలను సంధిస్తూ, కష్టపడి పనిచేసినా ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఒత్తిడిని అధిగమించడం గురించి మరియు హర్యానాలోని పాల్వాల్‌లోని షహీద్ నాయక్ రాజేంద్ర సింగ్ రాజ్‌కియా స్కూల్ విద్యార్థి ప్రశాంత్ అడిగారు. ఒత్తిడి ఫలితాలను ఎలా ప్రభావితం చేస్తుందనే దాని గురించి, పరీక్షల తర్వాత ఒత్తిడికి ప్రధాన కారణం పరీక్షలు బాగా జరిగాయనే సత్యాన్ని అంగీకరించకపోవడమేనని ప్రధాన మంత్రి అన్నారు. విద్యార్థుల మధ్య పోటీ అనేది ఒత్తిడిని కలిగించే అంశంగా కూడా ప్రస్తావిస్తూ, విద్యార్థులు తమ అంతర్గత సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటూ తమను తాము మరియు తమ పరిసరాలనుండి జీవించాలని మరియు నేర్చుకోవాలని సూచించారు. జీవితం పట్ల దృక్పథంపై వెలుగునిస్తూ, ఒక పరీక్ష జీవితానికి ముగింపు కాదని, ఫలితాల గురించి అతిగా ఆలోచించడం రోజువారీ జీవితంలో ఒక అంశంగా మారకూడదని ప్రధాని వ్యాఖ్యానించారు.

ప్రాంతీయ భాషనైనా తెలుసుకోవాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు మరియు మీరు వారితో మాట్లాడినప్పుడు భాష తెలిసిన వ్యక్తుల ముఖాలను ఎలా ప్రకాశవంతం చేస్తారో హైలైట్ చేశారు. బెంగాలీ, మలయాళం, మరాఠీ మరియు గుజరాత్ వంటి అనేక భాషలను మాట్లాడే గుజరాత్‌లోని వలస కార్మికుల 8 ఏళ్ల కుమార్తెను ప్రధాని ఉదాహరణగా ఇచ్చారు. గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట ప్రాకారాల నుండి తాను చేసిన ప్రసంగాన్ని గుర్తుచేసుకుంటూ, పంచప్రాన్‌లలో ఒకటైన (ఐదు ప్రతిజ్ఞలు) ఒకరి వారసత్వం పట్ల గర్వించడాన్ని ప్రధాని నొక్కి చెప్పారు. భారతదేశంలోని భాషలపై గర్వపడాలని అన్నారు.

**విద్యార్థులను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయుల పాత్రపై:**

ఒడిశాలోని కటక్‌కు చెందిన ఉపాధ్యాయురాలు సునన్య త్రిపాఠి విద్యార్థులను ప్రేరేపించడం మరియు తరగతులను ఆసక్తికరంగా మరియు క్రమశిక్షణగా ఉంచడం గురించి ప్రధానిని కోరారు. ఉపాధ్యాయులు సరళంగా ఉండాలని, టాపిక్ మరియు సిలబస్ విషయంలో చాలా కఠినంగా ఉండకూడదని ప్రధాన మంత్రి అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో సత్సంబంధాలు నెలకొల్పాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ విద్యార్థులలో ఉత్సుకతను పెంపొందించాలి, అది వారి పెద్ద బలం. నేటికీ విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు ఎంతో విలువ ఇస్తున్నారని అన్నారు. అందుకే ప్రధాని, ఉపాధ్యాయులు ఏదో ఒకటి చెప్పేందుకు సమయం కేటాయించాలని అన్నారు. క్రమశిక్షణను నెలకొల్పడానికి గల మార్గాల గురించి, బలహీనమైన విద్యార్థులను కించపరిచే బదులు, బలమైన విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రశ్నలు అడగడం ద్వారా ప్రతిఫలమివ్వాలని ప్రధాన మంత్రి అన్నారు. అదేవిధంగా, వారి అహంభావాలను దెబ్బతీసే బదులు క్రమశిక్షణ సమస్యలతో విద్యార్థులతో సంభాషణను ఏర్పాటు చేయడం ద్వారా, వారి ప్రవర్తనను సరైన దిశలో నడిపించవచ్చు. "క్రమశిక్షణను నెలకొల్పడానికి మనం శారీరక దండన మార్గంలో వెళ్లకూడదని నేను నమ్ముతున్నాను, మనం చర్చల ద్వారా సత్సంబంధాలను ఎంచుకోవాలి" అని అన్నారు.

**విద్యార్థుల ప్రవర్తనపై:**

సమాజంలో విద్యార్థుల ప్రవర్తన గురించి న్యూఢిల్లీకి చెందిన తల్లితండ్రులు శ్రీమతి సుమన్ మిశ్రా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, సమాజంలో విద్యార్థుల ప్రవర్తన యొక్క పరిధిని తల్లిదండ్రులు పరిమితం చేయకూడదని ప్రధాని వ్యాఖ్యానించారు. "సమాజంలో విద్యార్థి వికాసానికి సమగ్ర విధానం ఉండాలి. విద్యార్థులను ఇరుకైన గోళానికి పరిమితం చేయవద్దని ప్రధాన మంత్రి సలహా ఇచ్చారు మరియు విద్యార్థుల కోసం విస్తృత వృత్తాన్ని ప్రోత్సహించారు. విద్యార్థులు తమ పరీక్షల అనంతరం బయట ప్రయాణాలు చేసేలా ప్రోత్సహించాలని, వారి అనుభవాలను రికార్డు చేయాలని తాను ఇచ్చిన సలహాను గుర్తు చేసుకున్నారు. ఇలా ఫ్రీగా సెట్ చేయడం వల్ల వారు చాలా నేర్చుకోవచ్చు. 12వ తరగతి పరీక్షల తర్వాత వారిని తమ రాష్ట్రాల వెలుపలికి వెళ్లేలా ప్రోత్సహించాలి. కొత్త అనుభవాల కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. అలాగే పిల్లల మానసిక స్థితిగతులు, వారి పరిస్థితిపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు తమను తాము భగవంతుడి బహుమతికి సంరక్షకులుగా భావించినప్పుడు ఇది జరుగుతుందని అతను చెప్పాడు.

పరీక్ష పె చర్చా ప్రసంగాన్ని ముగిస్తూ, ఈ సందర్భంగా హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన ప్రధాన మంత్రి, పరీక్షల సమయంలో సృష్టించబడుతున్న ఒత్తిడితో కూడిన వాతావరణాన్ని పూర్తిగా తగ్గించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సంరక్షకులను కోరారు. ఫలితంగా, పరీక్షలు విద్యార్థుల జీవితాల్లో ఉత్సాహాన్ని నింపే వేడుకగా మారుతాయి మరియు ఈ ఉత్సాహమే విద్యార్థుల ప్రతిభకు హామీ ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమ లైవ్ ను డైట్ విద్యార్థులు, అధ్యాపకులు తిలకించారు

## Career Guidance & Counselling - Need of the Hour


When we employ as a career coach, our career counselling goals and objectives will include:

- Helping our students out what we want out of our education, our life, and who you are
- Discussing their ideas, feelings, and concerns about their educational and career choices
- Identifying the factors that they are currently influencing their career development
- Assessing their abilities, values, and interests
- Locating resources of career information
- Determining the next steps in a plan that they will develop to ensure and achieve their goals
- Career Guidance goals:
- Continue Education and learning
- Gain New Skills
- Earn a degree or Certification
- Participate in professional organizations
- Learn how other departments function
- Make a Resume /C V
- Intern with a Company to Gain Experience
- Make a Research
- Volunteer to learn new skills &technology
- Start his Own Business
- Make a Career Switch
- Work well with a team
- Improve job performance
- Increase duties and responsibilities
- Become an Expert in the job
- Improve performance metrics
- Apply for next level skill development
- Reach a Leadership Position
- Win an Award in the job
- Enhancing networking skills
- Developing communication skills

## ప్రాచీన తత్వవేత వేమన

యోగి వేమన జయంతి సందర్భంగా జనవరి 19 న డైట్ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు, అధ్యాపకులు వేమన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎల్. సుధాకర్, జి.జి.ఎస్. నాగేశ్వరరావు, జి. రవి, సారిపల్లి త్రినాధరావు, యం. మహాలక్ష్మి, జె. మాధవి, పి. హరిణి, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

# డైట్ లో జాతీయ యువజన దినోత్సవం



ఇండియా యూత్ ఐకాన్ (Youth Icon) స్వామి వివేకానంద జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా భీమిలి నందలి జిల్లా విద్యా శిక్షణ సంస్థ లో జనవరి 11న ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీ యు. మాణిక్యం నాయుడు మాట్లాడుతూ వివేకానంద యవ్వనంలోనే ఆదర్శప్రాయమైన జీవితంతో యూత్ఐకాన్ గానిలిచారని, భారత దేశ తత్వాన్ని ప్రపంచానికి పరిచియం చేసారని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీ యల్. సుధాకర్ మాట్లాడుతూ మహాత్ములు జీవిత చరిత్రలు నేటి యువతకు ఆదర్శ ప్రాయమని అన్నారు. వివేకానంద బోధనలు నేటికి యువతను చైతన్యం కలిగిస్తాయని, వాటి నుండి యువత స్పూర్తిని పొందాలని అన్నారు. అధ్యాపకుడు శ్రీ సారిపల్లి త్రినాధరావు మాట్లాడుతూ 1984లో భారత ప్రభుత్వం స్వామి జయంతిని జాతీయ యువజన దినోత్సవం గా నిర్వహించాలని నిర్ణయించి 1985 నుండి యువజన దినోత్సవాలను జరుపుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా యువ శక్తిని చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని అన్నారు.



## ★ డైట్ లో గాంధీ వర్ధంతి ★

జనవరి 30 గాంధీ మహాత్ముని వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం కళాశాలయందు గాంధీ విగ్రహానికి ప్రిన్సిపాల్ శ్రీ యు.మాణిక్యం నాయుడు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని శాంతి, సామరస్యం, సహనం లను ఆయుధంగా చేసుకొని శత్రువుల మనసును గెలుచుకోవాలని ఈ



సందర్భంగా చాత్రోపాధ్యాయులను కోరారు. గాంధీ జీవితం ఆదర్శప్రాయం అని అందరూ తదనుగుణంగా నడుచుకోవాలని, అదే మనం ఆయనకు ఇచ్చిన నిజమైన నివాళి అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీ ఎస్. త్రినాధ రావు, శ్రీ. ఎస్.కె. అల్లావుద్దీన్ శ్రీమతి పి హరిణి, శ్రీమతి జె. మాధవి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలు

జనవరి 10న డైట్ నందు సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. డుడు బసవన్న, హరి దాసు వేషాలు, రంగ వళ్ళులు, బోగి మంటలు, అలంకరణలతో వేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి.

















విశాఖపట్నం జిల్లాలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం అమలులో భాగంగా జిల్లా రిసోర్సు పర్సన్‌లకు శిక్షణలో మాట్లాడుతున్న డైట్ ప్రిన్సిపాల్ శ్రీ యు. మాణిక్యం నాయుడు గారు, డిప్యూటీ విద్యా శాఖాధికారి, డైట్ అధ్యాపకుడు శ్రీ ఏ. గౌరీ శంకర్రావు గారు.



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి దరి ఇటుక బట్టీలలో ఒరిస్సా కార్మికుల బడి ఈడు పిల్లలు బడి బయటే ఉండడంతో వారిని బట్టీలలో సందర్శించి పిల్లలతో, వారి తల్లిదండ్రులతో, బట్టీ యజమానులతో మాట్లాడి పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తున్న డీఈఓ. శ్రీమతి యల్. చంద్ర కళ గారితో డైట్ లెక్చరర్ రవి.

# భీమిలి డైట్ సమాచార స్రవంతి

పత్రిక పై మీ అభిప్రాయాలు పంపవలసిన చిరునామా:

ప్రిన్సిపాల్,
ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ,
భీమునిపట్నం,
విశాఖపట్నం జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 531163

PRIVATE CIRCULATION ONLY